RNI REG.NO. TELTEL/2021/83468

# రిపబ్లిక్ హిందుస్థాన్

తెలుగు దినపత్రిక

మంగళవారం | హైదరాబాద్ | 10.12.2024 www.republichindustan.in

COMBO OFFER
Two Websites at Just ₹9900/-
• Responsive website
• CMS E-PAPER + MAIN WEBSITE
• AI AUTOMATIC CONTENT WRITER (NEWS + OTHERS CONTENT)
• EARN MONEY WITH GOOGLE ADSENSE
at Just ₹9900/-
8985614333
Powered by: WEB39.IN

## మరో 100 విమానాలు కొనుగోలు చేయనున్న ఎయిరిండియా



రిపబ్లిక్ హిందుస్థాన్ :

మరో 100 విమానాలు కొనుగోలు చేయనున్న ఎయిరిండియా టాటా గ్రూప్‌కు చెందిన విమానయాన సంస్థ ఎయిరిండియా మరిన్ని విమానాలను కొనుగోలు చేస్తోంది. యూరప్‌కు చెందిన విమాన తయారీ సంస్థ ఎయిర్‌బస్‌కు మరో 100 విమానాల కొనుగోలుకు ఆర్డర్ పెట్టినట్లు తెలిపింది. ఇందులో 10 వైడ్‌బాడీ ఏ350 విమానాలు కాగా.. 90 నారోబాడీ ఏ320 తరగతికి చెందిన విమానాలు ఉన్నాయి. గతేడాది ఎయిర్‌బస్, బోయింగ్‌కు కలిపి 470 విమానాల కోసం చేసిన ఆర్డర్‌కు ఇది అదనం.

# సిరియా పై ఇజ్రాయెల్ భీకర దాడులు

- సిరియా సివిల్ వార్ లైవ్ అప్‌డేట్‌లు: ఇజ్రాయెల్ నౌకలు సిరియన్ నౌకాదళాన్ని నాశనం చేశాయని రక్షణ మంత్రి చెప్పారు



రిపబ్లిక్ హిందుస్థాన్ , ఇంటర్నేషనల్ డెస్క్ : ఇజ్రాయెల్ వైమానిక దాడులు మూడు సిరియన్ సైనిక స్థావరాలను మరియు ఇతర సౌకర్యాలను తాకినట్లు నివేదించబడింది, బషర్ అల్-అస్సాద్ పతనం తరువాత జరిగిన అతిపెద్ద దాడులలో హెలికాప్టర్లు మరియు విమానాలను ధ్వంసం చేశాయని సిరియన్ వర్గాలు ఉటంకిస్తూ రాయిటర్స్ పేర్కొన్నాయి. ఇంతలో, ఇజ్రాయెల్ PM నెతన్యాహు గోలన్ హైట్స్‌ను ఇజ్రాయెల్‌లో శాశ్వతంగా భాగమని పునరుద్ఘాటించారు. అయితే, US గోలన్ హైట్స్‌ను దాటి ఇజ్రాయెల్ చర్యలను "తాత్కాలికం" అని పేర్కొంది మరియు 1974 ఒప్పందానికి కట్టుబడి ఉండాలని కోరింది, అయితే UN బఫర్ జోన్‌లో ఇజ్రాయెల్ ఉనికిని విమర్శించింది.

అలాగే, బహిష్కరించబడిన సిరియన్ ప్రెసిడెంట్ అస్సాద్ యొక్క బాత్ పార్టీ జాతీయ ఐక్యతను నొక్కి చెబుతూ, అస్సాద్ అనంతర పరివర్తన దశకు మద్దతు ఇస్తానని ప్రతిజ్ఞ చేసింది.

ఇజ్రాయెల్ దక్షిణ సిరియాలో "స్టెరైల్ డిఫెన్స్ జోన్" విధించాలని లక్ష్యంగా పెట్టుకుంది, అది శాశ్వత

2 లో



## సర్పంచ్ ఎన్నికల నిర్వహణ పై సమీకసక్ష సమావేశం

రిపబ్లిక్ హిందుస్థాన్ , అదిలాబాద్ :

గ్రామ పంచాయితి ఎన్నికల నిర్వహణ ఏర్పాట్లలో భాగంగా రూపొందించిన ముసాయిదా పోలింగ్ స్టేషన్ల జాబితాపై ఏవైనా అభ్యంతరాలు ఉంటే ఈ నెల 12 వ తేదీ లోగా తెలియజేయాలని జిల్లా కలెక్టర్ , జిల్లా ఎన్నికల అధికారి రాజర్షి షా తెలిపారు .

2 లో

## నాగోబా టెంపుల్ ప్రిపరేషన్ ఆఫ్ మాస్టర్ ప్లాన్ పై......



నాగోబా టెంపుల్ ప్రిపరేషన్ ఆఫ్ మాస్టర్ ప్లాన్ పై జిల్లా పాలనాధికారి రాజర్షి షా సబ్ కలెక్టర్ యువరాజ్ మర్మట్, ట్రైనీ కలెక్టర్ అబిగ్యాన్ మాలవియలతో కలసి సమావేశం నిర్వహించారు.

# కర్ణాటక మాజీ ముఖ్యమంత్రి ఎస్ ఎం కృష్ణ కన్ను మూత!

*హైదరాబాద్, డిసెంబర్ 10 : కర్ణాటక మాజీ ముఖ్య మంత్రి, కేంద్ర మాజీ మంత్రి ఎస్‌ఎం కృష్ణ (92) కన్ను మూశారు. కొద్దికాలంగా వృద్ధాప్యం రిత్యా ఆయన అనారోగ్యంతో బాధపడు తున్నా రు. కాగా..ఈరోజు తెల్లవారు జామున బెంగళూరు సదాశివనగర్ లోని తన నివాసంలో తుదిశ్వాస విడిచారు. ఎంఎం కృష్ణ 1999 – 2004 మధ్య కర్ణాటక సీఎంగా పనిచేశారు. 2018లో ఆయన క్రియాశీలక రాజకీయాల నుంచి తప్పకున్నా రు.*

*ఎస్‌ఎం కృష్ణ మృతివార్త తెలుసుకున్న రాజకీయ ప్రముఖులు సంతాపం తెలియజేస్తున్నా రు.ఎస్‌ఎం కృష్ణ మైసూర్ లోని మహారాజా కళాశాలలో పట్టభద్రుడయ్యారు. అనంతరం బెంగళూరులోని ప్రభుత్వ న్యాయ కళాశాల లో లా పూర్తి చేశారు. ఆ తరువాత అమెరికాలోని టెక్సాస్ రాష్ట్రంలోని సదరన్ మెథడిస్ట్ విశ్వవి ద్యాలయంలో ఉన్నత విద్యనభ్యసించారు. రాజకీయాల్లో సుదీర్ఘకాలం*



*కొనసాగిన ఎస్‌ఎం కృష్ణ వివిధ కీలక పదవులు నిర్వహించారు.*

2 లో

## 'PMEGP' స్కీం ద్వారా రూ. 50 లక్షల రుణం పొందండి



రిపబ్లిక్ హిందుస్థాన్ : 'PMEGP' స్కీం ద్వారా రూ. 50 లక్షల రుణం పొందండి కేంద్ర ప్రభుత్వం నిరుద్యోగ యువత పారిశ్రామికవేత్తలుగా ఎదగాలనే లక్ష్యంతో 'ప్రధానమంత్రి ఉపాధి కల్పన పథకం (PMEGP)' ద్వారా రుణాలు అందజేస్తుంది. రూ.లక్ష నుంచి రూ.50 లక్షల వరకు రుణాలు మంజూరు చేస్తోంది. గ్రామీణ ప్రాంతాలకు 35 శాతం, పట్టణ ప్రాంతాలకు 25 శాతం వరకు సబ్సిడీ ఉంటుంది. రుణం పొందడానికి https://www.kviconline.gov.in/pmegpeportal/jsp/pmegponline.jsp వెబ్‌సైట్ ద్వారా దరఖాస్తు చేసుకోవచ్చు.

# పవన్ కళ్యాణ్ కు బెదిరింపు కాల్ చేసిన వ్యక్తిని గుర్తించిన పోలీసులు!



అమరావతి: డిసెంబర్ 10 : ఏపీ డిప్యూటీ సీఎం పవన్ కల్యాణ్ పేషీకి బెదిరింపు ఫోన్ కాల్స్ వచ్చిన విషయం తెలిసిందే. చంపే స్తామని హెచ్చరిస్తూ గుర్తు తెలియని వ్యక్తి నుంచి బెదిరింపు ఫోన్ కాల్స్, అభ్యంతరకర భాషతో సందేశాలు వచ్చాయి. బెదిరింపు కాల్స్, సందే శాలు వచ్చిన విషయాన్ని అధికారులు పోలీసుల దృష్టికి తీసుకెళ్లారు.

పోలీసులు ఈ ఘటనపై దర్యాప్తు ప్రారంభించారు. తాజాగా పవన్ కళ్యాణ్ కు బెదిరింపు కాల్స్ చేసిన వ్యక్తిని కృష్ణలంక పోలీసులు గుర్తించారు. ఆగంతకుడు సెల్ ఫోన్ ట్రాక్ చేసిన పోలీసులు లబ్బీపేటలో ఉన్నట్లుగా గుర్తించారు.

అయితే, పోలీసులు అక్క డికి వెళ్లేసరికి ఫోన్ స్విచ్ ఆఫ్ చేశాడు. సాంకేతిక పరిజ్ఞానం ఉపయోగించి బెదిరింపు కాల్స్ చేసిన వ్యక్తికోసం పోలీసులు గాలిస్తున్నారు.పవన్ కళ్యాణ్ పేషీకి బెదిరింపు కాల్స్ వచ్చిన సెల్ ఫోన్ నెంబర్ గల వ్యక్తి మల్లికా ర్జున రావుగా గుర్తించిన పోలీసులు.. మల్లికార్జున రావు ఎవరు? అనే కోణంలో విచారణ చేపట్టారు. ఈ క్రమంలో తిరువూరుకు చెందిన వైద్య దంపతులకు అతడు బావమరిదిగా గుర్తించారు. వ్యసనాలకు బానిసై భార్యబిడ్డలకు మల్లికార్జున రావు దూరంగా ఉంటు న్నట్లు పోలీసులు గుర్తించారు. తిరువూరుతోపాటు నెల్లూరులోకూడా మల్లికా ర్జునరావు ఉంటాడని తెలుసుకున్న పోలీసులు .. అక్కడ కూడా గాలిస్తు న్నారు. నాలుగు ప్రత్యేక బృందాలతో పోలీసులు గాలింపు

2 లో

## నాగబాబుకు మంత్రి పదవి.. సీఎం చంద్రబాబు ప్రకటన



**రిపబ్లిక్ హిందుస్థాన్ , అమరావతి** : ఏపీ డిప్యూటీ సీఎం పవన్ కళ్యాణ్ సోదరుడు నాగబాబుకు కేబినెట్‌లో చోటు దక్కింది. ఆయన్ను మంత్రివర్గంలోకి తీసుకోవాలని నిర్ణయించినట్లు సీఎం చంద్రబాబు ప్రకటించారు. 25 మంత్రి పదవులకు అవకాశం ఉండగా.. ప్రస్తుత మంత్రివర్గంలో 24 మంది ఉన్నారు. కూటమి పొత్తులో భాగంగా ఆ ఒక్క స్థానం జనసేన నుంచే భర్తీ కావాల్సి ఉంది. ఈ నేపథ్యంలో నాగబాబును మంత్రి మండలిలోకి తీసుకోవాలని నిర్ణయించినట్లు చంద్రబాబు ఓ ప్రకటనలో తెలిపారు.

## 'INDIA' బాధ్యతలపై చర్చ ఎప్పుడైంది?: ఒమర్ అబ్దుల్లా

**రిపబ్లిక్ హిందుస్థాన్ , ఢిల్లీ** : INDIA కూటమి సారథ్య బాధ్యతలు మమతా బెనర్జీకి ఇవ్వాలన్న డిమాండ్లు పెరుగుతున్న వేళ నేషనల్ కాన్ఫరెన్స్ ఆచితూచి అడుగులేస్తోంది. లోక్ సభ ఎన్నికల తర్వాత మిత్రపక్షాల భేటీనే జరగలేదని, అలాంటప్పుడు నాయకత్వ మార్పుపై ఎవరు చర్చించారని JK CM ఒమర్ అబ్దుల్లా ప్రశ్నించారు. సమావేశం నిర్వహించినప్పుడు మమత సారథ్య బాధ్యతలు కోరవచ్చని, అప్పుడే ఈ విషయంపై చర్చ జరుగుతుందన్నారు.

*మొదటి పేజీ తరువాయి భాగం*

మంగళవారం కలెక్టరేట్ సమావేశ మందిరంలో అదనపు కలెక్టర్ శ్యామలాదేవి, ట్రైనీ కలెక్టర్ అబిగ్యాన్ మాలవియా తో కలిసి గుర్తింపు పొందిన రాజకీయ పార్టీల ప్రతినిధులతో సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా జిల్లా పాలనాధికారి మాట్లాడుతూ, రాష్ట్ర ఎన్నికల సంఘం ఆదేశాల మేరకు ముసాయిదా పోలింగ్ కేంద్రాల జాబితాను రూపొందించడం జరిగిందని, ఈ నెల 7 వ తేదీన జిల్లాలోని అన్ని మండలాలు, గ్రామపంచాయతీ లలో ముసాయిదా జాబితాను ప్రదర్శించడం జరిగిందన్నారు. జిల్లా లో మొత్తం 473 గ్రామ పంచాయతీలు, 3870 వార్డులు ఉండగా, 3888 పోలింగ్ కేంద్రాలను గుర్తిస్తూ ముసాయిదా జాబితాను రూపొందించామని, ఈ ముసాయిదా జాబితా పై ఏవైనా అభ్యంతరాలు ఉన్నట్లయితే ఈ నెల, 12 న అన్ని మండలాల్లో అభ్యంతరాలు స్వీకరిస్తారని వచ్చిన అభ్యంతరాలను 13 వ తేదీన పరిష్కరించడం జరుగుతుందని తెలిపారు.

తుది ఓటరు జాబితాను 2024 డిసెంబర్ 17న ప్రచురించనున్నట్లు తెలిపారు.

ఈ సమావేశంలో జడ్పీ సీఈఓ జితేందర్, జిల్లా పంచాయితీ అధికారి శ్రీలత, dlpo ఫణీంద్ర,వివిధ రాజకీయ పార్టీల ప్రతినిధులు, తదితరులు పాల్గొన్నారు.

## విద్యా ,వైద్య అవకాశాలు సమానంగా లభించకపోవడం మానవ హక్కుల ఉల్లంఘనే

- **మానవ హక్కుల కమిషన్ మరింత సమర్థవంతంగా పనిచేయాలి**




**రిపబ్లిక్ హిందుస్థాన్ , మంచిర్యాల** : విద్యా,వైద్య అవకాశాలు అందరికీ సమానంగా లభించకపోవడం కూడా మానవ హక్కుల ఉల్లంఘనే అని, ప్రజల హక్కుల పరిరక్షణకు మానవ హక్కుల కమిషన్ మరింత సమర్థవంతంగా పని చేయాలని సోషలిస్ట్ రిపబ్లికన్ అసోసియేషన్ అధ్యక్షుడు, మానవ హక్కుల కార్యకర్త డాక్టర్ రాజలింగు మోతె అన్నారు. మంగళవారం అంతర్జాతీయ మానవ హక్కుల దినోత్సవం సందర్భంగా రామకృష్ణ పూర్ పట్టణంలో ఏర్పాటు చేసిన సమావేశం లో ఆయన మాట్లాడారు. మనిషి మనిషిగా జీవించడానికి హక్కులు అత్యంత అవసరమని, కానీ భారతదేశంలో శతాబ్దాలుగా కులం ఆధారంగా మనుషులపై వివక్ష కొనసాగుతుందని ఆయన అన్నారు. ఇప్పటికి కూడా జైల్లో కూడా కులవివక్ష కొనసాగుతుందన్నారు. ఇటీవల ఈ విషయాన్ని సుప్రీంకోర్టు తప్పు పట్టిందన్నారు. ఖైదీల చేతనే మరుగుదొడ్లు కడిగించడం,ట్యాంకులు శుభ్రం చేయించడం వంటి పనులపై సుప్రీంకోర్టు తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేసిందన్నారు. దీన్ని బట్టి భారతదేశంలో కులం పేరుతో మానవహక్కుల ఉల్లంఘనలు జరుగుతున్నాయన్నారు. స్త్రీలు,బాలికలు, వృద్ధులపై హింస పెరుగుతున్నాయని అన్నారు. విద్యా,,వైద్య అవకాశాలు అందరికీ సమానంగా లభించక, దేశ సంపద కొందరి చేతుల్లోనే ఉండడం కూడా మానవ హక్కుల ఉల్లంఘనే అని అన్నారు. ప్రభుత్వాలు అందరికీ సమాన అవకాశాలు కల్పించాలని, ప్రజాస్వామిక వాతావరణాన్ని ప్రోత్సహించాలని అన్నారు. అప్పుడే హక్కులు కాపాడబడి ప్రజలు ఆత్మగౌరవంతో జీవించగలరని అన్నారు. కార్యక్రమం లో సోషలిస్ట్ రిపబ్లికన్ అసోసియేషన్ నాయకులు అడెపు సురెంధర్, కాగితపు సునీల్,నడిపెల్లి సునీల్ రావు, హనుమండ్ల రమేష్ తదితరులు పాల్గొన్నారు.

*మొదటి పేజీ తరువాయి భాగం*

ఈ సందర్భంగా జిల్లా పాలనాధికారి మాట్లాడుతూ కెస్లాపూర్ నాగోబా ఆలయం శాశ్వత నిర్మాణ పనులు పూర్తి స్థాయిలో అన్ని ఏర్పాట్లు చేసేందుకు వేములవాడ EE ఉమ్మడి జిల్లా DE రాజేశ్వర్, వెంకటేశ్వర్లు , జిల్లా అసిస్టెంట్ కమిషనర్ నవీన్ కుమార్, EO రాజా మొగిలి లతో కలసి మాస్టర్ ప్లాన్ పై చర్చించడం జరిగింది.

ఈ సందర్భంగా నాగోబా ఆలయంలో శాశ్వత నిర్మాణ పనులు కమ్యూనిటీ హాల్, టాయిలెట్స్ , బోర్ వెల్, పంప్ సెట్స్, స్టెప్స్, విద్యుత్ దీపాలు, ధర్మశాల , అన్నదాన సత్రం , విద్యుత్, డార్మెటరీ హాల్స్, గెస్ట్ హౌస్, టాయిలెట్స్, రోడ్లు, తదితర నిర్మాణ పనుల పై వారం లోగా నివేదికలు తయారుచేసి సమర్పించాలని ఆదేశించారు.

*మొదటి పేజీ తరువాయి భాగం*

***కర్ణాటక రాష్ట్రంకు 16వ ముఖ్యమంత్రిగా, మహా రాష్ట్ర గవర్నర్ గా, కేంద్ర విదేశాంగ మంత్రిగానూ పనిచేశారు. ప్రజా వ్యవహా రాల రంగంలో ఎస్ఎం కృష్ణ అందించిన అసమాన సేవ లకుగాను కేంద్ర ప్రభుత్వం 2023లో పద్మవిభూషణ్ అవార్డుతో సత్కరించింది.***

***అయితే, ఆయన కాంగ్రెస్ పార్టీలో సుదీర్ఘకాలం కొనసాగినప్పటికీ.. చివరి దశలో భారతీయ జనతా పార్టీలో చేరారు.***

*మొదటి పేజీ తరువాయి భాగం*

చర్యలు చేపట్టారు. పవన్ కల్యాణ్ పేషీకి బెదిరింపు కాల్స్ రావడంపై హోంశాఖ మంత్రి అనిత స్పందించారు. డీజీపీతో మాట్లాడి వివరాలు తెలుసుకున్నారు. నిందితుడిపై కఠిన చర్యలు తీసుకోవాలని మంత్రి ఆదేశించారు.



**దళాల ఉనికి లేకుండా అమలు చేయబడుతుంది, సైన్యం వైమానిక దాడుల తరంగం సిరియా యొక్క వ్యూహాత్మక ఆయుధాల నిల్వలను నాశనం చేసిందని సైన్యం చెప్పినట్లు మంగళవారం చెప్పారు.**

**గత 48 గంటల్లో, అధ్యక్షుడు బషర్ అల్-అస్సాద్ ప్రభుత్వం కూలిపోయిన తర్వాత, విమాన నిరోధక బ్యాటరీలు, మిలిటరీ ఎయిర్‌ఫీల్డ్‌లు, ఆయుధాల ఉత్పత్తి ప్రదేశాలు, యుద్ధ విమానాలు మరియు క్షిపణులతో సహా లక్ష్యాలపై జెట్‌లు 350 కంటే ఎక్కువ దాడులు చేశాయని మిలటరీ తెలిపింది. ఇజ్రాయెల్ ప్రధాన మంత్రి బెంజమిన్ నెతన్యాహు మంగళవారం నాడు ఇజ్రాయెల్ సైన్యం సిరియా అంతటా వైమానిక దాడులను నిర్వహించిందని ధృవీకరించారు, ఇది పడగొట్టబడిన ప్రభుత్వ సైనిక సామర్థ్యాల అవశేషాలను లక్ష్యంగా చేసుకుంది. సిరియాలో ఆవిర్భవిస్తున్న కొత్త ప్రభుత్వంతో ఇజ్రాయెల్ శాంతియుత సంబంధాలను కోరుకుంటోందని ఆయన ఉద్ఘాటించారు.**

**దాడుల తర్వాత, సిరియా అంతర్గత వ్యవహారాల్లో జోక్యం చేసుకునే ఉద్దేశం ఇజ్రాయెల్‌కు లేదని, అయితే దాని భద్రతను కాపాడేందుకు మరియు తీవ్రవాద గ్రూపులు సిరియన్ సైనిక ఆస్తులను సంపాదించకుండా నిరోధించడానికి నిర్ణయాత్మకంగా వ్యవహరిస్తుందని నెతన్యాహు పేర్కొన్నారు.**




**నెతన్యాహు కొత్త సిరియా నాయకత్వానికి గట్టి హెచ్చరిక జారీ చేస్తూ, "కొత్త ప్రభుత్వం ఇరాన్‌ను సిరియాలో తిరిగి స్థాపించడానికి అనుమతించినట్లయితే, ఇరాన్ ఆయుధాలను హిజ్బుల్లాకు బదిలీ చేయడానికి లేదా మాపై దాడులు ప్రారంభించినట్లయితే, మేము గట్టిగా ప్రతిస్పందిస్తాము మరియు ఖచ్చితంగా ఒక భారీ ధర."**

**నెతన్యాహు తన కొనసాగుతున్న అవినీతి విచారణలో తన మొదటి రోజు వాంగ్మూలాన్ని ముగించిన కొద్దిసేపటికే, టెల్ అవీవ్‌లోని కిర్యా మిలిటరీ**

# కోనసీమ జిల్లాలో కాల్వలోకి దూసుకెళ్లిన కారు ముగ్గురు మృతి

**అమరావతి: డిసెంబర్ 10 అంబేద్కర్ కోనసీమ జిల్లాలో ఘోర ప్రమాదం జరిగింది, పి గన్నవరం మండలం ఊడిమూడి చింతవారిపేట వద్ద అదు పుతప్పి కారు కాలువలో దూసుకెళ్లడంతో ముగ్గురు మృతి చెందారు.**

**పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం... నేలపూడి విజయ్ కుమార్ అనే వ్యక్తి తన భార్య, ఇద్దరు పిల్లలతో కలిసి కారులో విశాఖఫట్నం నుంచి పి గన్నవరంలోని పోతవరం వెళ్తున్న క్రమంలో ఊడి మూడి శివారులోని చింతావారి పేట గ్రామ సమీపంలోకి రాగానే పొగ మంచుతో రోడ్డు కనిపించక కారు అదుపుతప్పి కాలువ లోకి దూసుకెళ్లింది.**



**ఈ ప్రమాదంలో భార్య, ఇద్దరు పిల్లలు మృతి చెందగా భర్త బ్రతికి బయటపడ్డాడు, అయితే ప్రమాద సమయంలో విజయ భాస్కర్ భార్య ఉమా, కారు డ్రైవింగ్ చేస్తున్నట్టు సమాచారం. గ్రామస్థుల సమాచారం మేరకు పోలీసులు ఘటనా స్థలానికి చేరుకొని కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు.**

# కన్నతల్లిని మళ్లీ స్మశానంలో వదిలేసిన కొడుకులు

జగిత్యాల డిసెంబర్ 10 : తల్లిదండ్రులకు అండగా నిలవాల్సిన కొడుకులు తల్లిని భారంగా భావిస్తున్నారు. కొందరు వృద్ధులైన తల్లిదండ్రులను వృద్ధాశ్ర మాలకు పంపిస్తుంటే కొందరు మాత్రం కనీస కనికరం కూడా చూపడంలేదు. అనాధలుగా రోడ్లపైన వదిలేస్తున్నారు. జగిత్యాల జిల్లాలో వృద్ధురాలు స్మశాన వాటికలో ఉంటున్న విషయము గత నెల 28న వెలుగులోకి వచ్చింది, అప్పుడు అధికా రులు ఆమె కొడుకులను పిలిపించి కౌన్సిలింగ్ ఇవ్వగా ఇంటికి తీసుకెళ్లారు. 12 రోజుల తర్వాత వృద్ధాప్యంలో ఉన్న కన్నతల్లిని రెండవసారి స్మశాన వాటికలో వదిలి వెళ్ళిపోయాడు. మూడు రోజుల నుండి స్మశానం లో వృద్ధురాలు బిక్కుబిక్కు మంటూ కాలం గడుపుతుంది.



# బైపాస్ బ్రిడ్జ్ పైనుండి క్రిందకు పల్టీ కొట్టిన కారు



జహీరాబాద్ మండలం రంజోల్ సమీపంలో సోమవారం రాత్రి ముంబై-హైదరాబాద్ హైవే- 65పై రోడ్డు ప్రమాదం జరిగింది. హైదరాబాద్ వైపు అతి వేగంతో వెళ్తున్న కారు అదుపుతప్పి బైపాస్ బ్రిడ్జ్ పైనుండి క్రిందకు పడిపోయింది అని స్థానికులు తెలిపారు. ఈ ప్రమాదంలో ఒకరికి తీవ్ర గాయాలు కాగా 108లో జహీరాబాద్ ప్రభుత్వాసుపత్రికి తరలించారు. ఘటనకు సంబంధించి పూర్తి వివరాలు తెలియాల్సి ఉంది.

# మీడియా సంస్థలపై రూ.100 కోట్ల పరువు నష్టం దావా

సౌర విద్యుత్ ఒప్పందం కొనుగోళ్లలో తనకు ముడుపులు అందాయంటూ ఈనాడు, ఆంధ్రజ్యోతి ప్రచురించిన, ప్రసారం చేసిన తప్పుడు, అసత్య కథనాలపై వైఎస్ జగన్ ఢిల్లీ హైకోర్టులో రూ.100 కోట్లకు పరువు నష్టం దావా వేశారు. వెంటనే ఆ కథనాలు, వీడియోలు తొలగించి, బేషరతుగా క్షమాపణలు చెప్పాలని ఢిల్లీ హైకోర్టులో పిటీషన్ వేశారు. దీంతో కోర్టు ఆ సంస్థల ఎడిటర్లకు సమన్లు జారీ చేసింది. తదుపరి విచారణను ఈ నెల 16కు వాయిదా వేసింది.




# నేడు కిన్వట్లో సత్సంగ్ సోహలా కార్యక్రమం




అదిలాబాద్ జిల్లా ఇచ్చోడ మండల్ మాదాపూర్ పట్వారిగూడా గ్రామానికి చెందిన వైష్ణవ సదన్ శాంతి బ్రహ్మ బ్రాహ్మనిష్ఠ మృదుభాషి ప్రవచన ఆదరణీయ వాక్చాతూరులు నారాయన్ మహారాజ్ ఆధ్వర్యంలో గో గీత వ గంగా త్రివేణి సంఘము గీతా జయంతి మోక్ష ఏకాదశి నీ పురస్కరించుకొని బుధవారం మధ్యాహ్నం 1.00 గంట నుంచి 3.00 గంటల వరకు సత్సంగ్ సోహాల కార్యక్రమమునూ కిన్వట పట్టణంలోని శ్రీ నర్మదే శ్వర మహాదేవ సాయిబాబా మందిర సభ మండపం వద్ద ఈ కార్యక్రమం నిర్వహిస్తున్నట్టు ఆలయ కమిటీ సభ్యులు తెలిపారు. ఈ సందర్భంగా కార్యక్రమాన్ని నిర్వహించే కమిటీ సభ్యులు మాట్లాడుతూ విశ్వకళ్యాణార్థం సత్సంగ్ సుహాల నిర్వహించడం జరుగుతుందని ఈ అవకాశాన్ని పరిసర గ్రామాల భక్తులు ప్రజలు ఈ సత్సంగ్ కార్యక్రమములో పాల్గొని తమ జన్మని పునీతం సార్థం చేసుకోవాలని కోరారు.

# కమిషన్ల కోసం కాదు.... రైతుల కోసం పని చేయండి

- అడిషనల్ కలెక్టర్ సంధ్యారాణి



**రిపబ్లిక్ హిందుస్థాన్ నల్లబెల్లి: ధాన్యం కొనుగోలు కేంద్రాలలో సౌకర్యాలపై అసహనం ఏపీఎం కు షోకాస్ నోటీసులు జారి. ఆరుగాలం కష్టపడి పండించిన పంటలకు గిట్టుబాటు ధర కల్పించడం మనందరి బాధ్యత అని వరంగల్ జిల్లా అడిషనల్ కలెక్టర్ సంధ్యారాణి అన్నారు. మంగళవారం ఆమె మండలంలోని నారక పేట నల్లవెల్లి ధాన్యం కొనుగోలు కేంద్రాలను సందర్శించారు. ఈ సందర్భంగా ఆమె నల్లబెల్లి మండల కేంద్రంలో ఏర్పాటు చేసిన ఐకెపి సెంటర్లో సౌకర్యాలపై అసహనం వ్యక్తం చేశారు. కొనుగోలు కేంద్రంలో ఏర్పాటుచేసిన ధాన్యం క్లీనింగ్ మిషన్ ఎందుకు వాడడం లేదని కనీసం దానికి కరెంటు కనెక్షన్ కూడా ఇవ్వకపోవడంపై ఆగ్రహం వ్యక్తం చేశారు. ఐకెపి సెంటర్ నిర్వాహకులు ఎంతమంది ఉన్నారని ప్రశ్నించగా ఒకరితోనే నిర్వహణ చేస్తున్నట్లు తెలిపారు. ఒకరితో ఎలా సాధ్యమవుతుందని కమిషన్ల కోసం ఇలాంటి కక్కుర్తి పనులు చేయకూడదని ఆమె మందలించారు. ధాన్యం కొనుగోలు కేంద్రంలో ఉండాల్సిన కనీస సౌకర్యాలు మంచినీరు కరెంటు టార్పాలిన్ పరదాలు లేకపోవడంపై ఆమె ఆగ్రహం వ్యక్తం చేశారు. సెంటర్ నిర్వహణ సరిగా లేదని ఏపీఎం సునీత పై ఆమె ఆగ్రహం వ్యక్తం చేస్తూ షోకాజ్ నోటీసులు జారీ చేయాలని అధికారులకు ఆదేశాలు జారీ చేశారు.**

# ప్రభుత్వ ఉపాధ్యాయులకు కీలక ఆదేశాలు!

హైదరాబాద్, డిసెంబర్ 10: తెలంగాణ రాష్ట్రంలోని ఇదే తరహాలో హైదరాబాద్ తోపాటు.., ప్రభుత్వ పాఠశాలల్లో టీచర్లు సరిగ్గా విధులకు హాజరు కావడం లేదని, అధికారులకు సమాచారం వచ్చింది, ఈ మేరకు ప్రభుత్వం కీలక ఆదేశాలు జారీ చేసింది, ఆయా పాఠశాలల్లో పనిచేసే ఉపాధ్యాయుల ఫొటోలను అందరికీ కనిపించే విధంగా బడుల్లో ప్రదర్శించాలని పాఠశాల విద్యాశాఖ సంచాలకుడు సమగ్ర శిక్ష రాష్ట్ర ప్రాజెక్టు డైరెక్టర్ ఈవీ నరసింహారెడ్డి తెలిపారు. ఈ మేరకు చర్యలు చేపట్టాలని ఆదేశించారు. అలాగే కొన్ని పాఠశాలల్లో ప్రభుత్వం నియమించిన టీచర్ల స్థానంలో ఇతర ప్రైవేట్ వ్యక్తులు పనిచేస్తు న్నారని, విద్యాశాఖకు ఫిర్యాదులు అందాయని. ఇలా ఒకరికి బదులు మరొకరు పనిచేస్తున్నట్లు తేలితే వారిపై కఠిన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు.



ఇప్పటికే అన్ని రాష్ట్రాల్లోని ప్రభుత్వ పాఠశాలల్లో పనిచేసే ఉపాధ్యాయులు తమ ఫొటోలను ఆయా పాఠశాలల్లో ప్రదర్శించాలని కేంద్ర విద్యాశాఖ పలు మార్లు ఆదేశించింది. ఈ నేపథ్యంలో రాష్ట్ర పాఠశాల విద్యాశాఖ కూడా పాఠశా లల్లో టీచర్ల ఫొటోలు ప్రదర్శించాలని తాజాగా ఆదేశాలు జారీ చేసింది.

ఖమ్మం జిల్లాలోని కొన్ని మారుమూల ప్రాంతాల్లో కొందరు సీనియర్ టీచర్లు ఆయా గ్రామాలకు చెందిన యువతీ యువకులకు రూ.10 వేల వరకు ఇచ్చి, వారిని బోధకులుగా నియ మించినట్లు తమ దృష్టికి వచ్చిందని.. మరికొన్ని జిల్లాల్లో ఉపా ధ్యాయులకు ఇతర డ్యూటీ (ఓడీ) సౌకర్యం లేకున్నా పాఠశాలలకు నెలల తరబడి హాజరు కావడం లేదన్న ఆరోపణలు వెల్లువె త్తుతున్నాయి. హైదరాబాద్ పాతబస్తీ ప్రాంతంలో ఇదే మాదిరి ప్రైవేట్ వ్యక్తులు టీచర్లుగా పనిచేస్తున్నట్లు ఫిర్యాదులు అందినట్లు తెలిపారు.

ఈ విధమైన తప్పిదాలకు పాల్పడితే కఠిన చర్యలు తప్పవని, తప్పనిసరిగా అన్ని పాఠశాలలు తమ ప్రాంగణాల్లో అక్కడ పనిచేసే టీచర్ల ఫొటోలను ప్రదర్శించాలని పాఠశాల విద్యాశాఖ అదేశించింది.